క్లుప్తంగా

వాగుల పరిశీలన

దేవరుప్పుల: మండలంలోని వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక రవాణా కొనసాగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో శనివారం రాత్రి మండల అధికారులు దాదాసాహెబ్‌కాలనీ ఏరియాను పరిశీలించారు. నాలుగు రోజుల్లో ఇసుక తరలించిన దాఖలాలు లేనట్టు కనిపించిందని ఎస్సై చెన్నకేశవులు, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్‌ఐ తెలిపారు. కాగా, ఇసుక దందా పేరిట ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు.

నేడు మాజీ మంత్రుల రాక

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి నేడు(ఆదివారం) ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రానున్నారని మండల పార్టీ అధ్యక్షుడుడు తీగల దయాకర్ శనివారం తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బెల్లయ్యనాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లి: గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన బెల్లయ్యనాయక్‌ను మండలంలోని కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో బెల్లయ్యనాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో అభినందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండల ఉపాధ్యక్షుడు గుగులోతు కొమురెల్లి, దేవస్వామి, మల్లేష్‌నాయక్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జనగామ రూరల్: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గంలోని బీఎస్పీ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు. తూడి సంజయ్, బక్క మారయ్య, రామగళ్ల విజయ్, గోల్లూరి సంతోష్ కుమార్, వంగపల్లి వినోద్ కుమార్, బక్క సునీల్, అందే ప్రశాంత్ , విజయ్, భాస్కర్, ఆంజనేయులు, నరేష్, కరుణాకర్, శశికుమార్, రంజిత్ ఉన్నారు.

కనులపండువగా రథోత్సవం



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం నిర్వహించిన రథోత్సవాన్ని ఈఓ లక్ష్మీప్రసన్న ప్రారంభించారు. గుట్ట పైనుంచి మొదలైన రథోత్సవం గ్రామ పురవీధుల్లో కనుల పండువగా కొనసాగింది. ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేసి మంగళ హారతులతో స్వామివరికి స్వాగతం పలికారు. కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, సంగోజు మోహనాచారి, గట్టు ఎల్లయ్య, జక్కుల రాజశేఖర్, గాజుల రజని, పుట్ట కిరణ్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత ఉత్సవాలు

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండా శివారు రామచంద్రగూడెంలో రెండు రోజుల పాటు నిర్వహించే దుర్గామాత ఉత్సవాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజల అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు చేశారు. మాజీ సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్, యామంకి ఎతేందర్, యామంకి ఉప్పలయ్య, వొట్టెం ఉప్పలయ్య, మహేందర్, పయ్యావుల రవి పాల్గొన్నారు.

చికిత్సపొందుతున్న వ్యక్తి మృతి

కొడకండ్ల: బైక్ ఢీకొని గాయపడిన రాయపర్తి మండలం ఆరేగూడేనికి చెందిన ఎంగిలి యాకయ్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్టు ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని రామవరంలో బంధువు అంత్యక్రియలకు యాకయ్య హాజరై టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా రామన్నగూడెం శివారులో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమార్తె అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోషకాహారం తీసుకోవాలి



కొడకండ్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ అంజయ్య

కొడకండ్ల: గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని తహసీల్దార్ అంజయ్య కోరారు. శనివారం మండలంలోని రామవరం రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి పోషణ పక్వాడ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా ఉండొచ్చని, పోషకాహారంపై అంగన్‌వాడీలు గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ జయంతి, డాక్టర్ హరికృష్ణ, కార్యదర్శి నాగమణి, సోమయ్య, ఎలీషా, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: పోషక విలువలతో కూడిన అహారాన్ని తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా తయారు కావాలని మండల ప్రత్యేక అధికారి మనోహర్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సుమన్ కోరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పోషకాహారంపై వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మచ్చ శారద, రాజేశ్వరి, రాజకళ, ఉమ జగదీశ్వరి, నాగమణి, సోమలక్ష్మి, అమృత, కళావతి, రజని, ఎలిజబెత్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని తహసీల్దార్ కిష్టయ్య సూచించారు. పోషణా పక్షం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అంకుషాపూర్ రైతు వేదిక భవనంలో పోషణ పక్వాడ్ నిర్వహించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయాలలో లభించే పోషకాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దార్ కిష్టయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం విటమిన్లు, ప్రొటీన్లు, ఖనిజలవణాలు అధికంగా ఉండే పోషకాహారాన్ని పిల్లలకు, గర్భిణులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ రామాదేవి, ఏసీడీపీఓ విక్టోరియా రాణి, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు ఆండాలు, రాధ, వినోద, ఏఈఓ రేష్మా, ఎంఎల్‌హెచ్‌డీ గాయత్రి, ఏఎన్‌ఎం అన్నపూర్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి సూచించారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో జరిగిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి కవిత, ఏఎన్‌ఎం ధనల్మి, అంగన్‌వాడీ టీచర్లు కవిత, శ్రీలత, రేణుక పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

చిల్పూరు: గర్భిణులు, చిన్నారుల తల్లులుపోషకాహారం తీసుకునే విధంగా అవగామన కల్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ అన్నారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మంద రేణుక ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాల్లో దూలమ్మ పాల్గొని మాట్లాడారు. టీచర్లు సట్ల కవిత, గుర్రం నీనా, స్వప్న, అరుణ, ఏఎన్‌ఎం ప్రవళిక, రోజారాణి పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు స్పందించాలి



నివాళులర్పిస్తున్న కోదండ రెడ్డి

బచ్చన్నపేట: రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందిచాలని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎ. కోదండరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో మృతుడు రఘుపతి భూసమస్య విషయం అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని 18 రెవెన్యూ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై తెలుసుకొని వాటికి సంబంధించిన పత్రాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 లక్షల భూమికి సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోయిందని, దానిని ప్రక్షాళన చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ధరణి కమిటీ వేశారని అన్నారు. త్వరలోనే ధరణి సైట్‌లో చేపట్టే మార్పులతో రైతులకు మంచి రోజులు రానున్నాయని తెలిపారు. డీటీ ఖాసీం, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, అల్వాల ఎల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ధరణి లోపాలే.. రైతులకు శాపాలు'

ధరణి వెబ్‌సైట్‌లోని లోపాలే రైతులకు శాపాలై రైతుల భూ సమస్యలు తీరక ఆత్మహత్యలు చేసుకునేలా మారాయని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎ.కోదండరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కొమ్మాట రఘుపతి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తిలో గోదాల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ దామోదర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గోదాల వంశీదర్‌రెడ్డి, బంద్రు సిద్దులు, అంబాల అంజనేయులు, సంకటి యాదగిరి, భాను, దుర్గేష్, సంపత్, రామచంద్రం, శ్రీను పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ దామోదర్‌రెడ్డి

మురుగు నీటిని మళ్లించారు

సాక్షి ఎఫెక్ట్

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులోనికి గ్రామానికి సంబంధించిన కాల్వల మురుగు నీరు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నెల 22న సాక్షి దినపత్రికలో 'ఇలాగైతే కొనుగోళ్లు ఎలా..?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ స్పందించారు. సబ్‌మార్కెట్ యార్డులోనికి వెళ్తున్న మురుగు నీటి మార్గాన్ని మూసివేశారు. గ్రామ అవతల ఉన్న పొలాలు, కుంటలోనికి మరో చోటు నుంచి మురుగు నీరు మళ్లించారు. దీంతో సబ్‌మార్కెట్ యార్డులో నీరంతా ఇంకిపోయి గట్టిపడి ధాన్యం కొనుగోలుకు, లారీలు, ట్రాక్టర్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.



మూసిన మురుగునీటి మార్గం

విప్లవ వీరుల స్ఫూర్తిని కొనసాగించాలి

జనగామ రూరల్: విప్లవ వీరుల స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప పోరాట యోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సోమయ్య, ఐలయ్య, యాకూబ్,నగేష్, సుదర్శన్, వీరస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

చిన్న వయస్సులో వీర మరణం పొందిన భగత్ సింగ్, అలాగే రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, కార్తిక్, దీరజ్, ప్రేమ్, గుణశేఖర్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, నాయకులు

బీజేపీలో పలువురి చేరిక



జఫర్‌గఢ్: బీజేపీలో చేరిన నాయకులు



పాలకుర్తి: మాట్లాడుతున్న మహేందర్

లింగాలఘణపురం: మండలంలోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో ఏదునూరి నాగరాజు, వెంకటేశ్, అనంద్, మహేందర్ ఉన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి రమేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రమేష్, అంజిరెడ్డి, రమేష్, శివరాజ్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ నుంచి..

జఫర్‌గఢ్: మండలానికి చెందిన మందపురి గణేష్‌గౌడ్, నేరెళ్ల రాజు, అరవింద్‌గౌడ్, పల్లె సంతోష్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ నేతృత్వంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి సమక్షంలో బీజేపీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా దశమంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దశమంతరెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు సింగారపు రమేష్, పందిబోయిన రాజు, గోదారి సాయిరాం, మారపల్లి రవి, చంద రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

పాలకుర్తి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు దుంపలి సంపత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మహేందర్ మాట్లాడారు. మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, కార్యదర్శి సోమేశ్వర్, రవి, అమరేందర్, రాజు, సైదులు, ముకద్దం పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన నార్లపురం నరేష్

విస్నూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నార్లపురం నరేష్ బీజేపీలో చేరాడు. ఆయనకు జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇందిరతో పాటు సీఎంను, రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా పనిచేసిన వారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం గ్రామానికి వచ్చిన సుధీర్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, పాలకుర్తి నాగరాజు, ఎండీ.మోసిన్‌అలీ, దామెర శ్రీను, ఎం.అనీల్, బొల్లం నాగరాజు, గౌరేష్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఆర్థికసాయం

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన మునిగెల రాహుల్ ఇటీవల మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

కుర్చీల బహూకరణ

జఫర్‌గఢ్: మండలంలోని రేగడితండా గ్రామ పంచాయతీ పరిధిలోని కేజీతండా అంగన్‌వాడీ కేంద్రానికి ఇదే తండాకు చెందిన భూక్య కీమానాయక్ సునీత దంపతులు పెండ్లి రోజు సందర్భంగా కూర్చీలను శనివారం బహూకరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్స్ వినారాణి తదితరులు పాల్గొన్నారు.



కుర్చీల్లో కూర్చున్న చిన్నారులు

ఆపరేటర్ ఉద్యోగం నుంచి తొలగించారు



మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటరమణ

దేవరుప్పుల: పదేళ్ల కిందట విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఇస్తే ఇనామ్‌గా ఇచ్చిన ఆపరేటర్ ఉద్యోగాన్ని ఆరు నెలలకే తొలగించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమర్‌గౌడ్‌కు బాధితుడు పైండ్ల వెంకటరమణ వినతి పత్రం ఇచ్చారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో మండలంలోని కడవెండిలో బాధితుడు వెంకటరమణ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిలో 10 సంవత్సరాల క్రితమే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణం అయిన వెంటనే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి దయాకర్‌రావు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు సెప్టెంబర్ నెలలో ఆపరేటర్‌గా శాఖపరంగా ఉద్యోగం కల్పించారు. ప్రస్తుత ప్రభుత్వం తమలాంటి వారిని ఈ నెల 7వ తేదీన తొలగించడంతో వీధిన పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద భూమి తీసుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఇచ్చిన ఉద్యోగాన్ని తొలగించిన తీరుపై విచారణ చేపట్టి భూదాత ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరినట్టు వివరించారు.

రెండు బైకులను ఢీకొట్టిన ఆటో

- ఇద్దరికి గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: ద్విచక్ర వాహనాలను వెనుకనుంచి వచ్చి ఆటో ఢీకొట్టిన ప్రమాదంలో బైక్‌లపై ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్న ప్రవీణ్‌కుమార్, బొమ్మినేని రవీందర్‌రెడ్డికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం ఘన్‌పూర్‌లో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. శివునిపల్లికి చెందిన ప్రవీణ్‌కుమార్, పాంనూర్ గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి ఇద్దరు వేర్వేరు బైక్‌లపై పని నిమిత్తం స్థానిక గాంధీ చౌరస్తా నుంచి రైల్వే గేటు వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో వారి వెనుకాల వస్తున్న ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారు రోడ్డుపై పడటంతో ప్రవీణ్‌కు ఎడమకాలుకు, తలకు, రవీందర్‌రెడ్డి తలకు గాయాలయ్యాయి. కాగా, స్థానికులు అందించిన సమాచారంతో 108 అంబులెన్స్ వాహనంలో ఈఎంటీ హరికృష్ణ, పైలట్ శ్రీనివాస్ వారికి ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ ముస్కె రాజు తెలిపారు.



తీవ్రంగా గాయపడిన ప్రవీణ్‌కుమార్

షార్ట్‌సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం



దగ్ధమైన ఇంటి సామగ్రి



బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్న లైన్‌మన్

రఘునాథపల్లి: షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటింట్లో మంటలు చెలరేగి రూ.80 వేల విలువైన వస్తువులు దగ్ధమైన సంఘటన మండలంలోని ఖిలాషాపూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండి శంకర్-పద్మ దంపతులు అద్దె పెంకుటింట్లో నివాసముంటున్నారు. హనుమాన్ మాల దారుడైన శంకర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలోనే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి భార్య పద్మ పిల్లలతో ఇంట్లో నిద్రపోయారు. అర్ధరాత్రి సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాప్తి చెందాయి. ఆ వేడితో పద్మ ఒక్కసారిగా లేచి పిల్లలతో బయటకు పరిగెత్తి భర్తకు సమాచారమిచ్చింది. వెంటనే శంకర్ సహచర మాలదారులతో కలిసి ఇంటికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను బిందెలతో నీళ్లు చల్లి ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న బట్టలు, ఇంటి సామగ్రి మంటలకు దగ్ధమయ్యాయి. సంఘటనతో రూ.80 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు శంకర్ వాపోయాడు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీదర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణలు కోరారు.

విద్యుత్ అధికారి ఔదార్యం..

షార్ట్‌సర్క్యూట్‌తో పేదరికానికి చెందిన బండి శంకర్ పెంకుటింట్లోని ఇంటి సామగ్రి దగ్ధం కావడంతో నిరాశ్రులయ్యారు. స్థానిక విద్యుత్ లైన్‌మన్ పి.వేణుగోపాలరావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి దాతృత్వం చాటారు.

కల్యాణం.. కమనీయం

స్టేషన్‌ఘన్‌పూర్: బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక తిరుమలనాథ ఆలయంలో శనివారం కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భజనలు, కీర్తనలతో ఆలయంలో భక్తిపారవశ్యం ఉప్పొంగింది. మొక్కులు చెల్లించుకున్న అనంతరం వారికి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో ఏసీపీ భీమ్‌శర్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, భక్తులు గన్ను శ్రీనివాస్, కొలిపాక సతీష్, మహంకాళి రవీందర్, కుంభం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

